RNI No. APTEL/2009/28868

# సిటిజన్ టైమ్స్

ప్రజా సమస్యలపై పోరాటమే మా లక్ష్యం

తెలుగు దినపత్రిక

CITIZEN TIMES TELUGU DAILY

సంపుటి :18 | సంచిక : 297 | సంపాదకులు : కంచర్ల సందీప్ కుమార్ | ప్రచురణ : విశాఖపట్నం | 2-9- 2026 | పేజీలు : 8 | వెల : 2/- రూ ॥

VOLUME: 18 | ISSUE : 297 | EDITOR:KANCHERLA SANDEEP KUMAR | PUBLISHED: VISAKHAPATNAM | 2-9-2026 | PAGES: 8 | PRICE : 2/- RS



## టార్గెట్ 2029...

# జనసేన పక్కా ప్లాన్ !



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

ఏపీలో మూడో ప్రాంతీయ పార్టీగా బలంగా పాతుకుని పోవాలని జనసేన చూస్తోంది. అందుకోసం ఇప్పటి నుంచే తగిన యాక్షన్ ప్లాన్ ని రెడీ చేసుకుంటోంది. అందులో భాగంగా ప్లాన్ ఏ ని స్థానిక సంస్థల ఎన్నికల ద్వారా అమలు చేయాలని చూస్తోంది. ఆ తరువాత ప్లాన్ బీ గా 2029 సార్వత్రిక ఎన్నికలను టార్గెట్ చేస్తోంది అని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముప్పయి శాతం సీట్లను జనసేన కోరడం వెనక అసలైన అసెంబ్లీ ఎన్నికల అజెండా ఉందని అంటున్నారు. ముప్పయి శాతం అంటే జనసేన పటిష్టంగా సంస్థాగతంగా మారడానికి వీలు అవుతుందని అంటున్నారు.

**డిమాండ్ చేసేందుకే :** జనసేన తన బలాన్ని పెంచుకోవాలి. అపుడే కూటమిలో సీట్లను ఎక్కువగా కోరడానికి వీలు ఉంటుందని అంటున్నారు. అందుకే రెండు విధాలుగా జనసేన తన కార్యక్రమాలను నిర్వహించాలని అనుకుంటోంది. ఒకటి సంస్థాగతంగా బలపడడం. ఇది జనసేన చేతిలోనే ఉంది. పార్టీ పదవులను అర్హులైన పనిమంతులైన సమర్ధులైన వారికి ఇవ్వడం ద్వారా పార్టీని గ్రౌండ్ లెవెల్ లో బలోపేతం చేసుకోవడం. ఈ విషయంలో జనసేన ఇప్పటికే చర్యలు చేపట్టింది. పార్టీ పదవులను తొందరలోనే భర్తీ చేస్తారు అని అంటున్నారు. అందులో వీర మహిళలకు యువతకు పెద్ద పీట వేస్తారు అని అంటున్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లను కూడా కూటమి నుంచి పెద్ద సంఖ్యలో పొందాలని జనసేన చూస్తోంది. ఇక్కడ కూడా నూటికి నూరు శాతం స్ట్రైక్ రేట్ ని సాధించడం ద్వారా పల్లెల నుంచి పట్టణాలకు నగరాల దాకా జనసేన అధికారిక హోదాలో విస్తరించడానికి చూస్తోంది అని అంటున్నారు.

**ఇదే షేర్ తోనేనా :** ఇక 2024 ఎన్నికల్లో జనసేన తీసుకున్న సీట్లు కానీ ఆ ఫార్ములా కానీ 2026 స్థానిక ఎన్నికల్లో కుదరదని ఆ పార్టీ స్పష్టంగా చెప్పేస్తోంది. 21 సీట్లు మొత్తం 175లో అంటే కేవలం ఎనిమిదవ వంతు అని అంటున్నారు. ఇపుడు అలా కాకుండా ముప్పై శాతం సీట్లు అంటే భారీ షేర్ గానే

తరువాయి 2లో..



# పింఛన్లు కాదు పేదల్లో భరోసా ముఖ్యం

మొగల్తూరులో చంద్రబాబు సభ

పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి

మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ

నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ

పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా

**మొగల్తూరు, సిటిజన్ టైమ్స్**

"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని,

తరువాయి 2లో..

## దేశ ప్రజలారా.. ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి: ప్రధాని మోదీ



**న్యూస్ డెస్క్, సిటిజన్ టైమ్స్**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం (ఏప్రిల్- జూన్)లో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు 7.8 శాతంగా నమోదు కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు అభినందనలు తెలిపిన ఆయన.. గతంలో చేసిన విజ్ఞప్తినే మరోసారి గుర్తుచేశారు. స్వదేశీ వస్తువులనే కొనుగోలు చేయాలని, విదేశీ ప్రయాణాలు వద్దని, అవసరం లేకుండా బంగారం కొనొద్దని మరోసారి కోరారు. ప్రస్తుతం కిర్గిస్థాన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఇన్‌స్టా వీడియో విడుదల చేశారు. "దేశ ప్రజలకు

తరువాయి 2లో..

# 30 ఏళ్ల కల.. ఈ సాగునీటి సవ్వడి

విద్య, .ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్



**అమరావతి, సిటిజన్ టైమ్స్**

'వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1 పనుల ప్రారంభోత్సవం ద్వారా 30 ఏళ్ల కల సాకారమైంది. గతంలో ఈ ప్రాజెక్టుకు

తరువాయి 2లో..



## ఎడిటోరియల్

# జనసేన వ్యూహాలు మామూలుగా లేవు..

## తెలంగాణపై పకడ్బందీ ప్రణాళిక సిద్ధం!

తెలంగాణలో జనసేన పార్టీ విస్తరణకు అడుగులు శరవేగంగా పడుతున్నాయి. ఇప్పటికే పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన జనసేన త్వరలో జరగబోయే ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సై అంటూ ప్రకటన చేసింది. ఇక మరో మూడు నెలల్లో జరగబోయే హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తోపాటు మల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలోనూ సత్తా చాటాలని తెలంగాణ జనసైనికులు నిర్ణయించడం హాట్ టాపిక్ అవుతోంది. తెలంగాణలో పట్టుకోసం ప్రయత్నిస్తున్న జనసేన వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఒకేసారి రాష్ట్రం అంతా హడావుడి చేయకుండా నెమ్మదిగా పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని జనసేన అధిష్టానం ఆలోచనగా ఉందని అంటున్నారు. జనసేన అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు తెలంగాణలో కూడా అభిమానులు ఉన్న విషయం తెలిసిందే. అయితే పవన్ ఆంధ్రా నాయకుడు అంటూ తెలంగాణకు చెందిన కొందరు నాయకులు విమర్శించడాన్ని జనసేన శ్రేణులు జీర్ణించుకోలేకపోతున్నాయి. అదే సమయంలో తెలంగాణపై తాను మాట్లాడకుండా ఎవరూ ఆపలేరని పవన్ కూడా భావిస్తున్నారు. ప్రత్యర్థులు ఎంతలా అడ్డుకోవాలని చూసినా పవన్ వ్యూహాత్మకంగా జనసేన పార్టీని విస్తరిస్తూ వస్తున్నారు. ఏపీలో ఎదురైన రాజకీయ అనుభవాలతో తెలంగాణలో పార్టీ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారని చెబుతున్నారు. జనసేనాని వ్యూహం ప్రకారం తెలంగాణలో ఇప్పటికిప్పుడు అధికారం కోసం పోరాడేలా ఉండకూడదని జనసేన సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు చెబుతున్నారు. ఒక్కో మెట్టు ఎక్కుతూ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో ముందుకు కదులుతున్నారని చెబుతున్నారు. ఈ వ్యూహంలో భాగంగానే ఖమ్మం పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం అయిందని అంటున్నారు. అదేసమయంలో హైదరాబాద్ నగరంతోపాటు మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్లలోనూ పోటీ చేయడం ద్వారా పార్టీ వాస్తవ బలంపై ఒక అంచనా వస్తుందని జనసేన నేతలు భావిస్తున్నట్లు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో హైదరాబాద్ లోని కొన్ని నియోజకవర్గాలలో బీజేపీతో పొత్తుతో జనసేన పోటీ చేసింది. ఆ అనుభవంతో కార్పొరేషన్ ఎన్నికల్లోనూ పోటీకి దిగి ఓటు బ్యాంకు పెంచుకోవాలని తెలంగాణ నేతలకు అధినేత పవన్ దిశానిర్దేశం చేశారని అంటున్నారు. పవన్ సూచనలతో తాజాగా హైదరాబాద్ లో భేటీ అయిన తెలంగాణ జనసేన నేతలు ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ పరిణామం జనసేన మిత్రపక్షం బీజేపీకి మింగుడు పడటం లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఆంధ్రా సెంటిమెంటుతో జనసేనతో జట్టు కట్టడానికి తెలంగాణ బీజేపీ భయపడుతోందని అంటున్నారు. అదే సమయంలో ఆ పార్టీ సొంతంగా పోటీ చేస్తే తమ విజయావకాశాలపై ప్రభావం చూపొచ్చని బీజేపీ నేతలు ఆందోళన చెందుతున్నారని అంటున్నారు. మొత్తానికి తెలంగాణపై పక్కా వ్యూహంతో అడుగులు వేయాలని జనసేన పార్టీ నిర్ణయించడం తీవ్ర సంచలనం అవుతోందని చెబుతున్నారు.

# పింఛన్లు కాదు పేదల్లో భరోసా ముఖ్యం

తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం-2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.

సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

అభివృద్ధి, సాంకేతికతతో నవశకం

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు. గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# టార్గెట్ 2029... జనసేన పక్కా ప్లాన్ !

పేర్కొంటున్నారు. మరి ఇదే ఫార్ములాతో 2029 ఎన్నికల వేళ అసెంబ్లీ సీట్లను తీసుకుంటారా అన్నది మరో చర్చ. అయితే రెండేళ్ల అధికారంలోనే జనసేన బాగా పుంజుకుంది అని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. మరి స్థానిక ఎన్నికల తరువాత మూడేళ్లకు సార్వత్రిక ఎన్నికలు వస్తాయి. అప్పటికి మరింతగా పుంజుకున్నామని జనసేన కొత్త ఫార్ములాను తెర మీదకు తీసుకుని వచ్చినా తేవచ్చు అని అంటున్నారు. అలా నలభై శాతం సీట్లు అంటే కనుక ఏ అరవై నుంచి డెబ్బై దాకా ఎమ్మెల్యే సీట్లకు టార్గెట్ చేస్తారా అన్న ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయని అంటున్నారు.

**సీఎం అభ్యర్థిగా :** ఇదిలా ఉంటే ఒక వైపు స్థానిక ఎన్నికలకు రంగం సిద్ధం అయింది. జనసేన ముప్పయి శాతం సీట్లను కోరుతోంది. ఇపుడు అసెంబ్లీ ఎన్నికలు లేవు, కానీ బలమైన సామాజిక వర్గాలు సీఎం అభ్యర్థిగా ప్రకటించాలని డిమాండ్ చేయడం కూడా కొత్త రాజకీయ చర్చలకు ఆస్కారం కల్పిస్తోంది. అంటే రాబోయే కాలానికి ఇప్పటి నుంచే ఆయా వర్గాలు రంగం సిద్ధం చేస్తున్నాయా అన్నది కూడా అంతా ఆలోచిస్తున్నారు. ఏది ఏమైనా జనసేన టార్గెట్ స్థానిక ఎన్నికల మీదుగా సార్వత్రిక ఎన్నికలు అని అంటున్నారు. ముందు ఇక్కడ బలపడాలి, ఆ మీదట అక్కడ కూడా గట్టిగా సీట్లను తీసుకుని బరిలో నిలిస్తే జనసేన కూడా రాజ్యాధికారం కోసం కూటమిలో డిమాండ్ చేసే పరిస్థితి వస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఒక పద్ధతి ప్రకారమే జనసేన ముందుకు సాగుతోంది అని అంటున్నారు.

# దేశ ప్రజలారా.. ఈ మూడు అంశాలు గుర్తుంచుకోండి: ప్రధాని మోదీ

అభినందనలు. 7.8% వృద్ధి గొప్ప విషయం. ప్రజల సంకల్ప బలం, కృషికి ఇది నిదర్శనం. ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో భారత్ ఈ అసాధారణ ఘనతను దక్కించుకుంది. ప్రపంచం యుద్ధంలో మునిగిపోయింది. ఎటుచూసినా యుద్ధ వార్తలే.. సంక్షోభాలే. సరఫరా గొలుసు పూర్తిగా దెబ్బతింది. 2020లో కొవిడ్ తర్వాత నుంచి నేటి వరకు ఎక్కడా స్థిరత్వం కనిపించడం లేదు. అయినా భారత్ పురోగమిస్తోంది" అని మోదీ తన వీడియోలో పేర్కొన్నారు. "పర్యటనల కోసం విదేశాలకు వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు దూరంగా ఉండండి. 'భారత్‌లోనే వివాహం చేసుకోండి' అనే మంత్రాన్నే మనం పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారాన్ని కొనడం మానుకోండి. స్థానికంగా తయారైన వస్తువులు, సేవలు ఎంత ఎక్కువగా ఎంచుకుంటే.. దేశం అంత ఎక్కువగా అభివృద్ధి చెందుతుంది. మనం స్వావలంబనకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఉంటే.. స్వాతంత్ర్యం వచ్చి 100 ఏళ్లు పూర్తయ్యేనాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతామనే విశ్వాసం నాకు ఉంది" అని మోదీ పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అంచనా వేసిన 7 శాతం కంటే ప్రస్తుత వృద్ధి రేటు ఎక్కువ. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా అనిశ్చితులు, ఇంధన సరఫరాకు అవరోధాలు వంటి పరిస్థితులను తట్టుకొని భారత ఆర్థిక వ్యవస్థ రాణించడం విశేషం. "ఈ వృద్ధిని దేశ ప్రజలు వేడుకలా నిర్వహించుకోవాలి. అదే సమయంలో వికసిత్ భారత్ దిశగా కృషి చేయాలి. 140 కోట్ల మంది ప్రజల ఐక్యత.. దేశాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్తుంది" అని ప్రధాని అన్నారు.

# 30 ఏళ్ల కల..

శంకుస్థాపన చేసిన చంద్రబాబే.. ఇప్పుడు ఫేజ్-1 పనుల్ని జాతికి అంకితం చేయడం అద్భుతం. కరవు పీడిత ప్రాంతాల్లో తరతరాలుగా ఎదురుచూస్తున్న క్షణం రానేవచ్చింది. ఫేజ్-1 ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, దాదాపు 4 లక్షల మందికి తాగునీరు అందనుంది. టన్నెల్ నుంచి కృష్ణా జలాలు తొలిసారి బయటకు రావడాన్ని చూడటం భావోద్వేగానికి గురిచేసింది. ఇది ఇంజినీరింగ్ అద్భుతం. మన రైతన్నలకు జీవనాధారం. వెలిగొండ జలసిరులు అభివృద్ధికి రెక్కలు. వైకాపా ప్రభుత్వంలో బొట్టు నీరు లేకుండానే సాగునీటి ప్రాజెక్టును ప్రారంభించి జగన్ 'చరిత్ర' సృష్టించారు. ఇలాంటి నకిలీ ప్రారంభోత్సవాలు నకిలీ పార్టీకే చెల్లుతాయి.'










# భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్..

## భవనాల తనిఖీల్లో మూడంచెల విధానం..

## పారదర్శక పాలనకు పెద్దపీట.. చంద్రబాబు నిర్ణయంతో భవన నిర్మాణదారులకు ఊరట

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,సెప్టెంబరు 1**

సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునే క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తూ, భవన నిర్మాణ అనుమతులు, తనిఖీల ప్రక్రియలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. భవనాల తనిఖీలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) మంజూరు ప్రక్రియలో నూతన మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా అవినీతికి, అనవసర జాప్యానికి అడ్డుకట్ట వేస్తున్నారని తెలిపారు. ఈ సంస్కరణల అమలులో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చొరవ అభినందనీయమని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం ప్రశంసనీయమని పల్లా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్య పక్షాల సమన్వయంతో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పల్లా తెలిపారు. నూతన విధానంలో భవనాల విస్తీర్ణాన్ని బట్టి లెవెల్-1, లెవెల్-2, లెవెల్-3 అధికారులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం, లెవెల్-3 అధికారిని 'కన్ఫర్మింగ్ అథారిటీ'గా నియమించడం ద్వారా బాధ్యతలను నిర్దేశించారని అన్నారు. ఓసీ కోసం దస్త్రాలు అనేక మంది అధికారుల టేబుళ్ల చుట్టూ తిరుగుతూ జాప్యానికి గురయ్యే పరిస్థితికి ఈ విధానం తెరదించనుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో, బీజేపీ భాగస్వామ్యంతో కూడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ అభివృద్ధి, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని పల్లా కొనియాడారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలను సరిచేస్తూ, ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసేందుకు వరుస సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. భవన నిర్మాణదారులను వేధిస్తూ లంచాలు డిమాండ్ చేసే కొంతమంది అధికారుల తీరుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గట్టి హెచ్చరికగా నిలుస్తుందని పల్లా అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, నిర్మాణదారులకు ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అవినీతి, అనవసర జాప్యాలను తొలగించి.. ప్రజలకు స్నేహపూర్వకమైన, పారదర్శకమైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

# వన్ స్టాప్ సెంటర్ ప్రారంభించిన గంటా



**భీమిలి,సిటిజన్ టైమ్స్, సెప్టెంబర్ 1**

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వన్ స్టాప్ సెంటర్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మంగళవారం ప్రారంభించారు. కేంద్ర ప్రభుత్వం భీమిలితో పాటు రాష్ట్రంలో మరో 10 వన్ స్టాప్ సెంటర్లు మంజూరు చేసిందని.. మహిళల్లో ధైర్యాన్ని నింపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. గృహ హింసతో పాటు వేధింపులు, దౌర్జన్యాలను అరికట్టడానికి ఉద్దేశించిన వన్ స్టాప్ సెంటర్ మహిళ రక్షణలో సాయంగా నిలుస్తుందన్నారు. ఈ సెంటర్లలో బాధిత మహిళలకు తాత్కాలిక వసతి, పోలీస్, మెడికల్, లీగల్, సైకాలజీ కౌన్సెలింగ్ ఒకే చోట లభిస్తుందని వివరించారు. మహిళ ఎస్.ఐ. సహా సెంటర్ అడ్మినిస్ట్రేటర్, పారా లీగల్, సైకాలజీ కౌన్సిలర్ తదితర 13 మంది సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మహిళ రక్షణలో దేశంలోనే విశాఖ మొదటి స్థానంలో నిలిచిందన్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మారికవలస గురుకులం సమస్యకు పరిష్కారం: గంటా



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్ , సెప్టెంబర్ 1**

మారికవలస ఎస్టీ గురుకుల పాఠశాల సమస్యకు ఎట్టకేలకు తెరపడింది. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, కార్యదర్శి గౌతమిలు మంగళవారం గురుకులంలో దాదాపు గంట పాటు విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొన్నారు. మారికవలస నుంచి వేరే ప్రాంతాల్లోని గురుకులాల్లో చేరిన విద్యార్థులు ఆయా గురుకులాల్లో చదువుకోవచ్చని.. అలా వద్దనుకునే వారు లేఖ ఇస్తే మారికవలసలోనే కొనసాగిస్తామని గంటా మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. ఈ ప్రతిపాదనకు తల్లిదండ్రులు ఆమోదం తెలిపారని.. 35 మంది పిల్లలను మారికవలసలోనే కొనసాగిస్తున్నట్టు వెల్లడించారు. గిరిజన విద్యార్థుల ఉన్నతి కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం వ్యవహారం వారం రోజులుగా రాంగ్ టర్న్ తీసుకోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ అంశాన్ని రాజకీయం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్ నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రుల మనో భావాలను ప్రభుత్వం ఎంతో గౌరవిస్తుందని.. పిల్లల్నీ వారి తల్లిదండ్రుల్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం ఏ కోశాన లేదని పేర్కొన్నారు. నీట్, ఐఐటీ శిక్షణ తీసుకునే 600 మందికి ఈ కేంద్రం సరిపోని పక్షంలో అదనపు వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

# అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ హుండీ ఆదాయం రూ.51 లక్షలు



**మామిడి కుదురు సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

మండలంలోని అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి దేవస్థానం స్వామివారి హుండీ ఆదాయం పర్యవేక్షణ అధికారి తనిఖీదారు జె. రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో గ్రామస్తులు, బ్యాంక్ ఆఫ్ బరోడా అధికారులు, ఆలయ సిబ్బంది, అర్చక స్వాములు లెక్కింపు నిర్వహించారు. 80 రోజులకు 50 లక్షల 81 వేల, 878 రూపాయలు నగదు, 22 గ్రాములు బంగారం, 390 గ్రాములు వెండి, వచ్చినట్లు తెలిపారు. అన్న ప్రసాదం ఉంది ద్వారా 32,542 నగదు తో కలిపి 51 లక్షల 14 వేల 420 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల చైర్మన్ మొల్లేటి లక్ష్మీనారాయణ, సహాయ కమిషనర్ నిర్వహణ అధికారి ఎం. రాంబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలి- ఆర్డీవోకు ఏబీవీపీ వినతి



**హుస్నాబాద్, సిటిజన్ టైమ్స్, సెప్టెంబర్ 01**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 11 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్‌లో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం వల్ల సుమారు 20 లక్షల మంది పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిందని, ఏటా 2 లక్షల మంది చదువు మధ్యలోనే ఆపేయాల్సి వస్తోందని, మరో 4.5 లక్షల మంది సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారంలోకి వస్తే గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రతి నెలా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లిస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్వయంగా విద్యాశాఖ బాధ్యతలు చూస్తున్నప్పటికీ బకాయిలు విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల హక్కు అని, కళాశాలలు ఆర్థిక సంక్షోభంలో పడటంతో పాటు లెక్చరర్ల ఉపాధి దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు విడుదల చేయకపోతే విశ్వవిద్యాలయాలు, కళాశాలల వేదికగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ప్రత్యేక ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలి




**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 1**

సెప్టెంబర్ 16 వరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం కొనసాగుతుందని, ప్రత్యేక ప్రచార రోజులను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ తెలిపారు. సెప్టెంబర్ 5, 6, 12, 13 తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవచ్చని, ఫారం-7, ఫారం-8 ద్వారా అభ్యంతరాలు, మార్పులు, చేర్పులు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఎన్యూమరేషన్ ఫారం పొందని వారు డిక్లరేషన్ ఫారంతో పాటు ఫారం-6ను బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. హియరింగ్ కు ధ్రువపత్రాలతో హాజరు కావాలి. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్లు హియరింగ్ కు ధ్రువపత్రాలతో హాజరు కావాలని, రీ-హియరింగ్ కు ఒక్కసారి మాత్రమే అవకాశం ఉంటుందని, ఆధారాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆధార్, కుల ధ్రువీకరణ, ఎస్ఎస్సీ, జనన ధ్రువీకరణ పత్రాలు ముఖ్యమైన ఆధారాలని పేర్కొన్నారు. 2004 తర్వాత జన్మించిన వారు తల్లిదండ్రులిద్దరి ధ్రువపత్రాలతో పాటు సంబంధిత ఓటరు ధ్రువపత్రం సమర్పించాలని, 2004కు ముందు జన్మించిన వారు తమ ధ్రువపత్రాలతో పాటు తల్లి లేదా తండ్రి ఆధారాలను సమర్పించాలని తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు దాదాపు లక్ష నోటీసులు జారీ చేశామని, నోటీసులు అందుకున్న ప్రతి ఓటరు నిర్ణీత సమయంలో హియరింగ్ కు హాజరై సహకరించాలని, ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించేందుకు బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని కలెక్టర్ సూచించారు.

# దివంగత చిట్టి అబ్బాయి సేవలు శిరస్మరణీయం

## వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు



**అమలాపురం సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1:**

మాజీ శాసనసభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత కుడుపూడి చిట్టబ్బాయి జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని వారి చిత్రపటానికి అమలాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంచే రమణారావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ.. చిట్టబ్బాయి ప్రజల కోసం నిరంతరం పరితపించిన మనసున్న మహానేత అని, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన చిట్టబ్బాయి సేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను, ప్రజాసేవా మార్గాన్ని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని రమణారావు అన్నారు. చిట్టబ్బాయి సేవలు మరువలేనివి ఆయన జ్ఞాపకాలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని రమణారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి కుమార్, పి.రాజశేఖర్, ప్రభాకర్,నేరేడుమెల్లి నరేష్, శ్రీనివాసరావు, సత్యసాయి కుమార్, కిషోర్, రామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పి డి



**ఉమ్మడి చిత్తూరు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 1(సిటిజన్ టైమ్స్)**

అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామ పంచాయతీ నందు పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో అన్నమయ్య జిల్లా పీడీ (డి ఆర్ డి ఏ.)యమ్. నాగేశ్వర రావు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందించారు. పెన్షన్లు ఉదయం ఆరు గంటలనుండే లబ్ధిదారుల ఇంటివద్దకు వెళ్లి నేరుగా అందించడం ప్రజలు గర్వించదగ్గ విషయమని ప్రభుత్వం ఈ కార్యక్రమం పై ప్రత్యేక దృష్టి పెట్టి వంద శాతం పంపిణీ జరిగే విధంగా చర్యలు చేపట్టడం కూటమి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఎంపీడీఓ. కె శ్రీహరి, వెలుగు ఏపీఎం బి. రజిని కుమారి, వెలుగు సీసీ సూరి బాబు, పంచాయతీ కార్యదర్శి బి. వెంకటయ్య, మరియు సచివాలయం సిబ్బంది, సంఘమిత్రలు పాల్గొన్నారు.

# ఆర్డీవోకు గౌరవెల్లి భూనిర్వాసితుల వినతి

## తక్షణమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల చేయాలని డిమాండ్



**హుస్నాబాద్, సెప్టెంబర్ 1 (సిటిజన్ టైమ్స్):**

గౌరవెల్లి రిజర్వాయర్ పరిధిలో నిర్వాసితులకు అందాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని తక్షణమే విడుదల చేయాలని కోరుతూ బాధితులు స్థానిక ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. ప్రాజెక్టు కింద భూములు కోల్పోయి ఆరేళ్లు గడుస్తున్నా తమ సమస్యను ఎవరూ పట్టించుకోవడం లేదని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రూ. 6 లక్షల ప్యాకేజీ ఇస్తామని కాలయాపన చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చినప్పటికీ నేటికీ 117 మందికి ప్యాకేజీ అందలేదని వారు పేర్కొన్నారు. భూములు కోల్పోవడంతో పాటు రావాల్సిన ప్యాకేజీ డబ్బులు అందకపోవడంతో ఆడపిల్లల పెళ్లిళ్లు చేయలేక, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బాధితులు వాపోయారు. ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతూ అలసిపోయామని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి మిగిలి ఉన్న 117 మందికి తక్షణమే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామికి లక్ష రూపాయలు విరాళం

**అమలాపురం. సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

జిల్లా ఇన్చార్జి నాగ శ్రీనివాస్ సఖినేటిపల్లి మండలం , అంతర్వేది గ్రామములో వేంచేసియున్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం నందు నిర్వహించు నిత్య అన్నదానం ట్రస్టునకు రాజమండ్రి నివాసి పోలిశెట్టి లక్ష్మి శ్రీనివాస్ గౌరీ దంపతులు రూ.1,00,000/- విరాళముగా సమర్పించియున్నారు. వీరికి శ్రీ స్వామి వారి దర్శనానంతరము, ఆలయ సూపర్డెంట్ పి.విజయసారథి శ్రీ స్వామి వారి చిత్రపటం మరియు ప్రసాదముల అందజేయుట జరిగింది.



# జనసేన ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

### జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా

### స్వర్గీయ నల్లా ఇంద్రాణి మెమోరియల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆనందరావు

### సేవా దృక్పథంతో పవన్ కళ్యాణ్ బర్త్‌డే వేడుకలు: రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్



**అమలాపురం సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 01**

మంగళవారం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మది నోత్సవాన్ని (సెప్టెంబర్ 2) పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే అమలాపురం పట్టణంలో బృహత్తర ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అమలాపురం పట్టణం వెంకటేశ్వర స్వామివారి ఆలయం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి కళ్యాణ మండపంలో, నల్లా శ్రీధర్ సతీమణి స్వర్గీయ నల్లా ఇంద్రాణి మెమోరియల్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ అమలాపురం టౌన్ నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానుల కలయికతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఉచిత మందుల పంపిణీ కార్యక్రమాన్ని అమలాపురం శాసనసభ్యులు శ్రీఅయితాబత్తుల ఆనందరావు ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అహరహం శ్రమిస్తున్న నాయకుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే ఇలాంటి సామాజిక, సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో ప్రశంసనీయమని కొనియాడారు. స్వర్గీయ నల్లా ఇంద్రాణి జ్ఞాపకార్థం ఈ మెగా క్యాంప్ నిర్వహించి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో పలువురు నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. స్థానిక ప్రజలు, జనసేన కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లా శ్రీధర్, జనసేన తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు వైద్య బృందం పాల్గొన్నారు.

## కాకినాడ కలెక్టర్‌ని అభినందించిన రాష్ట్ర గవర్నర్

### రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఇండియన్ రెడ్ క్రాస్ గోల్డ్ మెడల్ ను అందుకున్న కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్..




**కాకినాడ సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 01**

మంగళవారం విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన భారతీయ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వార్షిక సర్వసభ్య సమావేశం లో రాష్ట్ర గవర్నర్ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రతిష్టాత్మకమైన గోల్డ్ మెడల్ అవార్డును పురస్కారాన్ని స్వీకరించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో సభ్యత్వ నమోదు, విరాళాల సేకరణలో కనబరిచిన అత్యుత్తమ ప్రతిభను గుర్తించి ఈ పురస్కారానికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ వారు ఎంపికయ్యారు. సమాజ సేవా కార్యక్రమాలు, రెడ్ క్రాస్ నిర్వహణలో విశేష కృషి చేశారని కాకినాడ జిల్లా కలెక్టర్ ను ఈ సందర్భంగా గవర్నర్ అభినందించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ ఘనత సాధించడం పట్ల కాకినాడ జిల్లా ప్రజలు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ తమ శుభాకాంక్షలు తెలిపారు.

## రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ కు నిరసనగా కాంగ్రెస్ ధర్నా



**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 1**

ఉత్తరాఖండ్ లో రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆందోళన చేపట్టింది. ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. రాహుల్ గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మల్లికార్జున ఖర్గేను అవమానించిన బీజేపీ కార్యకర్తలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష నాయకులపై బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపించింది. దళిత నాయకుడిని అవమానించడం బీజేపీ అహంకారానికి నిదర్శనమని, అసలైన దోషులపై చర్యలు తీసుకోకుండా రాహుల్ గాంధీపైనే కేసులు పెట్టడం కక్షసాధింపు చర్య అని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ ధర్నాలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండతో మారనున్న మార్కాపురం జిల్లా దశ-దిశ

### కలెక్టర్ విజయ సునీత వెల్లడి..




**మార్కాపురం: (సిటిజన్ టైమ్స్); సెప్టెంబర్; 01:**

మూడు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వెలుగొండ ప్రాజెక్టు కల సాకారమైందని మార్కాపురం జిల్లా కలెక్టర్ విజయ సునీత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా నల్లమలసాగర్‌కు కృష్ణా జలాలు విడుదల కావడం చారిత్రాత్మక ఘట్టమన్నారు. వెలుగొండ ప్రాజెక్టుతో నాలుగు జిల్లాల్లో సుమారు 4.4 లక్షల ఎకరాలకు సాగునీరు, 23 లక్షల మందికి తాగునీరు అందే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. దీంతో కరువు ప్రాంతంగా ఉన్న మార్కాపురం జిల్లా అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. అయితే ప్రాజెక్టు కోసం ఇళ్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక గ్రీవెన్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అర్హులైన నిర్వాసితులకు పరిహారం, పట్టాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిర్వాసితుల ఓటు హక్కు మార్పు అంశంపై హెడ్‌ఆఫీస్ మార్గదర్శకాలు తీసుకుని ప్రత్యేక చర్యలు చేపడతామని కలెక్టర్ విజయ సునీత వెల్లడించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావడంతో మార్కాపురం జిల్లా ఆర్థిక, వ్యవసాయ రంగాల్లో కొత్త మార్పులకు బాటలు పడతాయని అధికారులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

### దేశంలోనే అత్యధికంగా రూ.4 వేల పింఛన్ ఇస్తున్న

# ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

**ఏలూరు/నూజివీడు: (సిటిజన్ టైమ్స్):సెప్టెంబరు 1:**



ఏలూరు జిల్లాలో 2,55,107 మంది పింఛన్ లబ్ధిదారులకు రూ.112.49 కోట్ల పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆగిరిపల్లి మండలంలో సుమారు 9,390 మంది లబ్ధిదారులకు రూ.4,12,25,500 పింఛన్లను, ఆగిరిపల్లి గ్రామంలో సుమారు 1,420 మంది లబ్ధిదారులకు రూ.62.65 లక్షల పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ఉదయం ఆగిరిపల్లి గ్రామంలో నిర్వహించిన 'పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు. ఉదయం 7 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందజేశారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ, దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా వివిధ కేటగిరీలకు అత్యధిక మొత్తంలో సామాజిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, కిడ్నీ తదితర వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల చొప్పున పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన అపార అనుభవం, పరిపాలనా దక్షతతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని మంత్రి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి సంతకంతో పింఛన్లను రూ.4 వేలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నెలా మొదటి తేదీనే పింఛన్ లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఉదయాన్నే పింఛన్ మొత్తాన్ని అందిస్తున్నామని, మొదటి తేదీ ఆదివారం వంటి సెలవు రోజున వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించే విధానాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. పేదల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో సాధారణంగా రూ.600 నుంచి రూ.2 వేల వరకు మాత్రమే సామాజిక పింఛన్లు అందుతున్నాయని మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అర్హతను బట్టి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తూ ఆయా కుటుంబాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా నిలుస్తున్నారని అన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి తొలి విడతగా 80 వేల ఇళ్లు త్వరలో మంజూరు కానున్నాయని, ఇందులో గ్రామీణ ప్రాంతాలకు తొలి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేసే అంశంపై ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు.

# క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పీజిఆర్ఎస్ సమస్యలు పరిష్కారం అవుతాయి

### డివిజన్ మండల స్థాయి అధికారులకు కలెక్టర్ దిశా నిర్దేశం



**అమలాపురం సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పీజిఆర్ఎస్ సమస్యలు పరిష్కారం అవుతాయని డివిజన్ మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయం నుండి చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్, భూ ప్రధాన పరిపాలన అధికారి జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు పాయింట్ కలెక్టర్లతో 22ఎ నిషేధిత భూములు, రీ సర్వే, డిజిటలైజేషన్ ఆఫ్ రెవిన్యూ రికార్డ్స్, పి పి బి డిస్ట్రిబ్యూషన్, ఓఆర్ సిఎం వంటి అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తే పి జి ఆర్ ఎస్ సమస్యలు పరిష్కారం అవుతాయని, జిల్లాలో డివిజన్ మండల స్థాయి అధికారులు అర్జీదారుడు సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేయాలని కలెక్టర్ తెలియజేశారు. 22ఎ నిషేధిత భూముల రీ సర్వే పనులు వేగవంతం చేసి వాటి పరిష్కార మార్గాలపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రీ- సర్వే పనులపై జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించి, డిజిటలైజేషన్ ఆఫ్ రెవిన్యూ రికార్డ్స్ లో పొందుపరచాలని కలెక్టర్ తెలియజేశారు.ఆన్లైన్ ద్వారా వచ్చే అర్జీలను డిజిటలైజేషన్ చేసి వెంటనే పరిష్కార మార్గాలు చూపాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వి సుబ్బారావు ల్యాండ్ రికార్డ్స్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**పి గన్నవరం సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి. గన్నవరం మండలం, పోతవరం గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పి. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, మత్స్యకారులు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పి. గన్నవరం నియోజకవర్గ పరిధిలో మొత్తం 37,541 మంది లబ్ధిదారులకు రూ.15.88 కోట్ల విలువైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక భరోసా లభిస్తుందని, వారి కుటుంబ అవసరాలకు ఇది ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య వల్ల దోమల చేరి అనారోగ్య పాలవుతున్న కుటుంబం

**నూజివీడు /గుడిపాడు :(సిటిజన్ టైమ్స్): సెప్టెంబర్: 01:**

ముసునూరు మండల పరిధిలో గల గుడిపాడు గ్రామంలో మసీదు రోడ్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి మురుగునీరు సరిగ్గా ప్రవహించకపోవడం, దుర్వాసన రావడం, దోమలు, ఇతర కీటకాలు పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని నూరు బాషా షకూర్ బి ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ప్రధాన సమస్య సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వాడుకున్న నీళ్లు కానీ వర్షపు నీరు కానీ నీరు వెళ్లడానికి దారి లేక ఇక్కడే నిల్వ ఉండడం వల్ల దుర్వాసనతో దోమలతో ఇబ్బందులు పడుతున్నామని నూరు భాష షకూర్ బి అన్నారు. నిలిచిపోయిన మురుగునీటిలో దోమలు కీటకాలు పెరిగి వివిధ రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయని, నిత్యం శుభ్రమైన వాతావరణ పరిస్థితులు లేకుండా ఇబ్బందులు పడుతున్నామని. ఇంట్లో సభ్యులందరికీ దోమలు కుట్టి జ్వరాలతో బాధపడుతున్నామని దయచేసి ఈ సమస్యని పై అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించవలసిందిగా ఈ కుటుంబం కోరుకుంటుంది.



# ముత్తరాసు పల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి


**ముత్తుముల అశోక్ రెడ్డి కి ఘనస్వాగతం పలికిన కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తదితర నేతలు,కార్యకర్తలు.**

**కొమరోలు, సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**


కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లి గ్రామంలో మంగళవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సెప్టెంబర్ మాసానికి సంబంధించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముత్తరాసుపల్లి గ్రామానికి చేరుకున్న శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, కొమరోలు సహకార సంఘం చైర్ పర్సన్ ముత్తుముల సంజీవరెడ్డి తదితర నేతలకు కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో గ్రామ వెలుపల మేళ తాళాలతో బాణసంచా కాల్పులతో ఘన స్వాగతం పలికి, శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఆ సందర్భంగా తరలివచ్చిన కార్యకర్తలతో శాసనసభ్యులు అశోక్ రెడ్డి కరచాలనం చేస్తూ పేరుపేరునా వారిని పలకరించి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో పర్యటించిన శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు.ఆ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి



నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి చేస్తున్న కృషిని ప్రజలకు వివరించారు. ఆ కార్యక్రమంలో గిద్దలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి,డైరెక్టర్లు షేక్ హసీనా,బిజ్జాల తిరుమలరెడ్డి, గజ్జలకొండ నారాయణ, క్లస్టర్ కోఆర్డినేటర్ పందన బోయిన భూపాల్,,కొమరోలు మాజీ వార్డ్ మెంబర్ షేక్ సుభాని తదితర నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## జనసేన ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ రక్తదాన శిబిరం




**అమలాపురం సిటిజన్ టైమ్స్ సెప్టెంబరు1**

పట్టణంలో లో శ్రీ రాజరాజేశ్వరి కళ్యాణ మండపం నందు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించినారు. ఈ కార్యక్రమం జనసేన రాష్ట్ర నాయకులు నల్లా శ్రీధర్ గ నాయకత్వంలో జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రేపు పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం హస్తకళ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చెక్క భీముడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల గ్రామం జనసేన నాయకులు గొల్ల కోటి వెంకటేష్ ఆకేటి వెంకటేశ్వరరావు ఆకేడి శ్రీనివాసరావు సూద చిన్నబ్బులు గడ్డల బాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ సొమ్ములతో అదృశ్యమైన ఇంజనీరింగ్ అసిస్టెంట్




**అమలాపురం సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్1**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గం బండారులంక గ్రామపంచాయతీ పరిధిలో 75 మందికి పంపిణీ చేయాల్సిన పెన్షన్ సొమ్ములు రూ.3.11 లక్షలతో అదృశ్యమైన ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివశంకర్ ఎక్కడ..తనకు ఏమైనా అనారోగ్యం చేసిందా,ఇక మరేదైనా జరిగిందా.ఇంతవరకు బండారులంక పంచాయతీ కార్యదర్శి కోరుమిల్లి శ్రీనివాస్ పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు.అయితే జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు మాత్రం రాష్ట్రస్థాయి అధికారులకు జరిగిన తప్పిదం పై ఇప్పటికే ఫిర్యాదు చేశారు. కాకపోతే మంగళవారం సాయంత్రానికి 75 మందికి పెన్షన్లు పంపిణీ చేసే విధంగా పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. అయితే అదృశ్యమైన శివశంకర్ ఆచూకీ మాత్రం ఇంతవరకు తెలియలేదని,రాత్రి జ్వరంతో బాధపడినట్టు కుటుంబ సభ్యులు చెప్పారని కార్యదర్శి చెప్పడం విశేషం.

## రూ.6.25 కోట్లతో గ్రామీణ రహదారుల అభివృద్ధికి శ్రీకారం

**రామచంద్రపురం నియోజకవర్గంలో నాలుగు ప్రధాన రోడ్డులకు శంకుస్థాపన**

**కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్**

**రామచంద్రపురం/ కె గంగవరం, సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

రామచంద్రపురం నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదేశాల మేరకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్లు కూటమి పార్టీ నాయకులుతో కలిసి మంగళవారం పలు రహదారి అభివృద్ధి పనులను ప్రారంభించారు. మొత్తం రూ.6.25 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నాలుగు ప్రధాన రోడ్డు పనులకు వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ,రామచంద్రపురం మండలంలో కేవన్ఎఫ్ రోడ్డు నుంచి వెంకటాపాలెం -- గణపతినగరం వరకు రోడ్డు అభివృద్ధి నిధులు- రూ.1.49 కోట్లుతో శంకుస్థాపన చేశారు. కె.గంగవరం మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుంచి కొత్తకొంపలు -- కుదుపూరు సావరం మీదుగా రోడ్డు అభివృద్ధి నిధులు- రూ.1.36 కోట్లు పేకేరు నుంచి పొలమూరుపాడు (దుగ్గుదూరు మీదుగా) రోడ్డు నిధులు: రూ.1.48 కోట్లుతో , సత్యవాడ నుంచి కూళ్ల -- నీలగిరిపేట మీదుగా రోడ్డు అభివృద్ధి నిధులు- రూ.1.92 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ స్ట్రెంతనింగ్ ప్రాజెక్ట్ నిధులతో మొత్తం వ్యయం నాలుగు రహదారి పనులకు మొత్తం కేటాయించిన నిధులు రూ.6.25 కోట్లుతో శంకుస్థాపన చేశారు. మంత్రి సుభాష్ ఆదేశాలు మేరకు ప్రారంభమైన ఈ రహదారి పనులు పూర్తయిన అనంతరం రామచంద్రపురం, కె.గంగవరం మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగవంతం కావడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగుల ప్రయాణాలకు ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ ప్రాజెక్ట్స్ ఎ రాంబాబు, ఈ ఈ సీతమ్మ నాయుడు, జె ఈ కొండలరావు, జె ఈ యేసు రత్నం, గంగవరం మండలం టీడీపీ అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లెలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించిన డాక్టర్ మల్లికార్జున రెడ్డి**

**అభినందించిన సమ్మన రమణయ్య, సమ్మన తిరుపతి**





**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో లక్ష్మీ గణపతి దేవస్థానం సమీపంలో గల మెయిన్ రోడ్డులో మంగళవారం రమణమ్మ మెమోరియల్ మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పామూరు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సమ్మన రమణయ్య, సమ్మన తిరుపతి, గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది.శిబిరంలో ఎముకలు, కీళ్ల సమస్యలు, బీపీ, షుగర్ తో పాటు వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న సుమారు 200 మందికి డాక్టర్ మల్లికార్జున రెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్య సలహాలు అందించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే వైద్య పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పించడంతో పలువురు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రమణమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు వివిధ ప్రాంతాల్లో 42 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు.ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు వ్యాధులను తొలిదశలోనే గుర్తించి తగిన వైద్య చికిత్స అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. దీర్ఘకాలిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు గ్రామీణ ప్రజలకు మరింత చేరువ చేయడానికి ఉచిత వైద్య శిబిరాలను కొనసాగించుటకు తమ వంతు కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మల్లికార్జున రెడ్డిని అభినందించారు అనంతరం శాలువా తో ఘనంగా సన్మానించి అభినందించారు ఈ కార్యక్రమంలో సమ్మన్న రమణయ్య, సమ్మన తిరుపతి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం.. నీళ్లు విడుదల చేశాం

**చంద్రబాబు ఈ ప్రాంత ప్రజల పాలిట దైవం**

**నిర్వాసితులు త్యాగధనులు -ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి**




**మార్కాపురం, సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి వెలిగొండ ప్రాజెక్టు నుండి నీళ్లు విడుదల చేశామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆనందంగా తెలిపారు. మంగళవారం స్థానిక జవహర్ నగర్ లోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి, మార్కాపురం జిల్లా సాధన వంటి హామీలు ఇచ్చామని, అందులో భాగంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ప్రాంత ప్రజల పాలిట దైవం అయ్యారని అన్నారు. సోమవారం జరిగిన ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వేలాదిమంది ప్రజలు తరలివచ్చి ఆ చారిత్రాత్మక దృశ్యాన్ని కళ్లారా తిలకించి ఆనంద భాష్పాలు రాల్చడం తాను స్వయంగా చూశానని, ఆ ఆనందం మాటల్లో చెప్పలేనిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 23 లక్షల మందికి తాగునీరు అందించే ఈ బృహత్తర ప్రాజెక్టు కోసం ఏడు గ్రామాల ప్రజలు తమ గ్రామాలు ఖాళీ చేసి త్యాగం చేశారని, ఆ త్యాగధనులు 23 లక్షల మంది గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని, దేవుళ్లను పూజించినట్లుగానే నిర్వాసితులను కూడా ప్రతిరోజూ గుర్తు తెచ్చుకోవాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు నీటి విడుదలతో ఈ ప్రాంత రూపురేఖలు త్వరలోనే పూర్తిగా మారనున్నాయని, మార్కాపురం అభివృద్ధిలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కందుల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు

**- ఎస్సై బండ్ల భార్గవ్**





**కందుకూరు , సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని కందుకూరు పట్టణ ఎస్ఐ బండ్ల భార్గవ్ అన్నారు. వాహనాలు రోడ్డు కట్టదుద్దంగా పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తున్న వాహనాలపై ఈరోజు సాయంత్రం చలానాలు విధించారు. అదేవిధంగా షాపుల యజమానులు కూడా తమ షాపు ముందు పార్కింగ్ చేసే వాహనాలు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూసుకోవాలని షాపులో యజమానులకు తెలిపారు. కందుకూరు పట్టణంలో ప్రతి ఒక్కరూ సహకరించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా సహకరించాలని ఎస్సై భార్గవ్ తెలిపారు.

## సిపిఎస్ రద్దు ర్యాలీలో పాల్గొన్న ఏపీటీఎఫ్ నాయకులు




**సి ఎస్ పురం, సిటిజన్ టైమ్స్ సెప్టెంబర్ 1**

ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక డిమాండ్ అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్)ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపిఎస్)ను పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలో భారీ ర్యాలీ మరియు ధర్నా కార్యక్రమం నకు మద్దతు తెలుపుతూ మండలంలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేశారు. ఉద్యోగుల సామాజిక భద్రతకు భరోసా కల్పించే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు భారీ ఉద్యమ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా ఏపీటీఎఫ్ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, సిపిఎస్ జిల్లా నాయకులు కె చెన్నయ్య, ఏపీటీఎఫ్ నాయకులు షేక్ హమ్మద్, ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న న్యాయమైన డిమాండ్ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఐక్యతను చాటారు. సీపీఎస్ రద్దు సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.




# ప్రజా సేవలో అలుపెరుగని పోరాటం: జనసేన సీనియర్ నేత చల్లా రామిరెడ్డి (సుబ్బు)

## పార్టీ ఆవిర్భావం నుంచే గంభీరంలో జనసేన సిద్ధాంతాలను ఇంటింటికీ చేరవేసిన నిబద్ధత

## ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, సేవా కార్యక్రమాలతో ప్రజా నాయకుడిగా గుర్తింపు



**విశాఖపట్నం, సిటిజన్ టైమ్స్,సెప్టెంబర్ 01:**
గంభీరం గ్రామంలో జనసేన పార్టీ అంటే ముందుగా గుర్తొచ్చే పేరు సీనియర్ నాయకుడు చల్లా రామిరెడ్డి (సుబ్బు). పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను నమ్ముకుని, పార్టీ ఆవిర్భావం నాటి నుంచే ఆయన పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరిస్తూ, జనసేన జెండాను పటిష్టంగా నిలబెట్టడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఎటువంటి ఆర్భాటాలు లేకుండా క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను కలుపుకుంటూ ముందుకు సాగుతూ గ్రామ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ వెన్నంటి నిలుస్తున్నారు. రాజకీయాలతో పాటు నిరంతర ప్రజాసేవకే ఆయన ప్రాధాన్యతనిచ్చారు. గ్రామంలోని నిరుపేదలకు అండగా నిలవడం, యువతకు మార్గదర్శనం చేయడం, పండుగలు, ఆపత్కాలాల్లో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయన ప్రజల మన్ననలు పొందారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా ముందుండి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయడంలో చల్లా రామిరెడ్డి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ పట్ల అంకితభావం, నిస్వార్థ ప్రజాసేవతో గంభీరం గ్రామంలో సీనియర్ నాయకుడిగా ఎదిగిన చల్లా రామిరెడ్డి (సుబ్బు) సేవలను స్థానిక ప్రజలు, జనసేన శ్రేణులు ప్రశంసిస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి, ప్రజల



సంక్షేమానికి మరింతగా తోడ్పడతారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నాగర్ కర్నూల్‌లో ఘనంగా పెన్షన్ ద్రోహ దినం

### సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలని డిమాండ్




**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 1**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఐడీవోసీ కార్యాలయం ఎదుట టీజీఈజేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో పెన్షన్ ద్రోహ దినాన్ని ఘనంగా నిర్వహించారు. భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని, ఉద్యోగులకు వెంటనే రెండో పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 6 డీఏలను తక్షణమే విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీజీఈజేఏసీ నాయకులు కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని టీజీఈజేఏసీ జిల్లా నాయకులు భావండ్ల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నిహారిక

### ఖైదీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా




**సిటిజన్ టైమ్స్ నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 1**
నాగర్ కర్నూల్ సబ్ జైలును జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నిహారిక సందర్శించారు. ఖైదీలకు కల్పిస్తున్న వసతులపై ఆరా తీశారు. న్యాయవాదిని పెట్టుకునే స్థోమత లేని ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. సబ్ జైలులోని వంటశాల, ఆహార పదార్థాలు, వంట సరుకులను పరిశీలించారు. ఖైదీలకు మెనూ ప్రకారం ఆహారం అందుతుందా అని ఆరా తీసి, ఆహార పదార్థాలను రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం జైలు పరిసరాలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య, అసిస్టెంట్ కౌన్సిల్స్ పవన శేష సాయి, భవాని బాయి, జైలు సిబ్బంది పాల్గొన్నారు.





**మామిడిశెట్టి సత్తిబాబు**, జనసేన పార్టీ చక్కపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు



జనసేన పార్టీ అధ్యక్షులు
డిప్యూటీ సీఎం
పవర్ స్టార్

**శ్రీ పవన్ కళ్యాణ్ గారికి**

**జన్మదిన శుభాకాంక్షలు**



| | |
|---|---|
| సూడా వెంకటేష్ (చిన్న) | జనసేన నాయకులు, మెగా యూత్ ఫోర్స్ ఉమ్మడి తూ.గో జిల్లా కన్వీనర్, అమలాపురం |
| పిండి రాజా | జనసేన సీనియర్ నాయకులు, అమలాపురం |
| దామిశెట్టి సత్యనారాయణ (డిఎస్ఎన్ కుమార్) | జనసేన సీనియర్ నాయకులు, అమలాపురం |
| మద్దా చంటి బాబు | నియోజకవర్గ నియోజవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ జనసేన జిల్లా కార్యదర్శి |
| సలాది బుచ్చిరాజు | జనసేన సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వీరవల్లి పాలెం |
| గుర్రాల రమాదేవి రాంబాబు | మాజీ ఎంపీటీసీ, కొండుకుదురు |
| అడపా నాగభూషణం | వైస్ ఎంపీపీ జనసేన ఎంపీటీసీ వీరవల్లి పాలెం |
| తోలేటి ఉమామహేశ్వరరావు | జనసేన సీనియర్ నాయకులు అయినవల్లి |
| పడాలగిరి | జనసేన సీనియర్ నాయకులు అయినవల్లి |
| సలాది ప్రసాద్ | అంబాజీపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జనసేన నాయకులు, పొట్టిలంక |



VOTE FOR GLASS
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
డా॥ సందీప్ పంచకర్ల గారు
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్
జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్
దేవర శివ
5వ వార్డు జనసేనపార్టీ అధ్యక్షులు




జనసేన పార్టీ అధినేత
గౌ॥ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
VOTE FOR GLASS
పంచకర్ల నాగ సందీప్ గారికి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్
జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్
గొలగాని గోవింద్ బాలు
MS Balu Events, Mayan Catering
ఉప్పాడ కళ్యాణ్
యూత్ అధ్యక్షులు,
వెల్లంకి గ్రామ పంచాయతి
జనసేన పార్టీ
కొర్రాయి సాయి
ప్రధాన కార్యదర్శి
వెల్లంకి గ్రామ పంచాయతి
జనసేన పార్టీ
జనసేన పార్టీ, వెల్లంకి గ్రామ పంచాయితీ




ప్రజల కోసం...
ప్రగతి కోసం...
పోరాటం చేసే
ప్రజానాయకుడు
సేవే లక్ష్యం...
సమాజచే శ్వాస...
సత్యం కోసం
సంకల్పం...!
జనసేన పార్టీ
ఉప ముఖ్యమంత్రివర్యులు
జనసేన పార్టీ అధినేత
శ్రీ పవన్ కళ్యాణ్ గారికీ
జన్మదిన
శుభాకాంక్షలు
మీ అడుగు
ప్రజల గుండెలో దీపం...
మీ ఆలోచన
దేశ భవిష్యత్తుకు పథం...
మీ నడకే
మాకు స్ఫూర్తి...!!
సమాజ సేవే లక్ష్యం
యువతకు మార్గదర్శకత్వం
నిజాయితీ, న్యాయం, నియమ శిక్షణ
సంపూర్ణ అభివృద్ధే ధ్యేయం
మీ నాయకత్వం కొనసాగాలి...
ప్రజా ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ వెంటే ఉంటాయి...
కోరుకోండ శివాజీ
సీనియర్ నాయకులు - జనసేన పార్టీ
మామిడిలోవ, ఆనందపురం మండలం
మరియు పేరెంట్స్ కమిటీ చైర్మన్
కేజీబీవి ఆనందపురం మండలం
విశాఖపట్నం జిల్లా




జై జనసేన
Deputy
CHEIF
MINISTER




శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గార్కి
జన్మదిన శుభాకాంక్షలు




HAPPY BIRTHDAY
ప్రశాంత్ తాడివాడ
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు




JANASENANI
డా॥ పంచకర్ల సందీప్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్
జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్
గౌ॥ శ్రీ కొణిదల పవన్‌కళ్యాణ్ గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
కొడితుల శంకర్రావు
ఆనందపురం మండల
జనసేన సెక్రెటరీ




డా॥ పంచకర్ల సందీప్ గారు
జనసేన భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు
గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
మజ్జి శ్రీను (Retd. Army)
కార్యదర్శి, విశాఖపట్నం జిల్లా (రూరల్)




VOTE FOR GLASS
డా॥ సందీప్ పంచకర్ల గారు
మహా రక్తదాన
శిభిరం
తేది : సెప్టెంబర్ 2, 2026
వేదిక : జనసేన పార్టీ కార్యలయం, ఎండాడ
సమయం: ఉదయం 9.00 గం॥ల నుండి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
శాఖరి శ్రీనివాస్
8వ వార్డు అధ్యక్షులు, భీమిలినియోజకవర్గ బూత్ ఇన్‌ఛార్జ్
8వ వార్డు కమిటీ సభ్యులు మరియు జన సైనికులు - భీమిలి నియోజక వర్గం




శాఖరి శ్రీనివాస్,
8 వార్డు అధ్యక్షులు
భీమిలి నియోజకవర్గ
బూత్ ఇంచార్జ్
పంచకర్ల నాగ సందీప్ గారు
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్
జనసేన పార్టీ
భీమిలి నియోజకవర్గం
ఇంచార్జ్
రాష్ట్ర సంక్షేమమే తనకు పరమావధిగా భావిస్తూ,
నిరంతరం ప్రజాశ్రేయస్సు కోసం పరితపించే జననేత,
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,
జనసేన పార్టీ అధ్యక్షులు
శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి
హృదయపూర్యక జన్మదిన శుభాకాంక్షలు.
ప్రజల కోసం ఆయన చేస్తున్న సేవలు,
రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చూపుతున్న
దృఢ సంకల్పం మరింత బలపడాలని
కోరుకుంటూ, ఆయురారోగ్యాలతో,
సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు
ప్రజలకు సేవలందించాలని
మనస్ఫూరిగా ఆకాంక్షిస్తున్నాను.
రవితేజ రేగులగెడ్డ
భీమిలి నియోజకవర్గం













Printed, published,and owned by kancherla Sandeep kumar. Published at Door. No. 19-57, Deendayalpuram, mudasarlova, Visakhapatanam, Andrapradesh 530040.
Printed at Sri Sai Ganga printer's and publications flat no. 504,Bharat towers, 5th lane, Dwarakanagar, Visakhapatanam,Andrapradesh 530016.
Editor. Kancherla Sandeep Kumar. RNI No. APTEL /2009/28868.PHONE No. 9966447776